క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ బాలాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జయశ్రీకాలనీ ఫీడర్ పరిధిలోని స్వాగత్‌గ్రాండ్ హోటల్ నుంచి మీర్‌పేట చౌరస్తా, గాంధీనగర్, సర్వోదయనగర్, ప్రగతినగర్, జయశ్రీకాలనీ, శివాజీనగర్, సాయివిహార్, ఓల్డ్ సీతాహోమ్స్, తిరుమల ఎన్‌క్లేవ్, ఎంఎల్ఆర్ కాలనీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు. అదేవిధంగా 11కేవీ వాంబే కాలనీ ఫీడర్ పరిధిలోని లలితానగర్, విజయా హోమ్స్, వెంకటాద్రినగర్, రాఘవేంద్రనగర్, వాంబేకాలనీ, ఆదిత్యనగర్, వీరమణికాలనీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన సీనియర్ నాయకుడు



మంత్రితో మ్మద్ నసీర్‌పాషా

మహేశ్వరం: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ మహ్మద్ నసీర్ పాషా సోమవారం నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. మహేశ్వరం మండలంలోని రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రం నుంచి స్టేషన్ తిమ్మాపూర్ వయా మన్సాన్‌పల్లి చౌరస్తా, కోళ్లపడకల్-పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు వరకు గల రోడ్లను నాలుగు లేన్లుగా ఏర్పాటు చేయాలని మంత్రిని నసీర్‌పాషా కోరారు. మంత్రి రోడ్ల నిర్మాణంపై సానుకూలంగా స్పందించారని నసీర్‌పాషా పేర్కొన్నారు.

బారికేడ్ల ఏర్పాటుతో ప్రమాదాల నివారణ



బారికేడ్లను ఏర్పాటు చేస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

కందుకూరు: మండల పరిధిలోని బాచుపల్లిలో మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లిమ్స్ ఆస్పత్రి అందించిన బారికేడ్లను సోమవారం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రారంభంలోని దేవాలయం, ప్రభుత్వ పాఠశాల వద్ద ఆ ఆస్పత్రి అందించిన బారికేడ్లను ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఇవి ఉపయోగపడనున్నాయన్నారు. అనంతరం లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కొంతం బాల్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, మల్లగల్ల విజయ్, కప్పాటి అంజిరెడ్డి, ఎర్ర ప్రభు, కుమ్మరి అంజయ్య, పి.కుమార్, శంకరయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఈ మేరకు ఆమె కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమెకు రూ.23 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వెంకటయ్య, జంగయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మీర్‌పేట: బాలాపూర్ మండల పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా 30 మంది విద్యావలంటీర్లను నియమిస్తానని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. దళిత సంక్షేమ సమితి అధ్యక్షుడు బైగళ్ల ఓంప్రకాశ్ ఆధ్వర్యంలో అప్పికట్ల భరత్‌భూషన్ చారిటబుల్ ఫౌండేషన్, గ్రేస్ ఫౌండేషన్, బందు సొసైటీల సహకారంతో జిల్లెలగూడలోని చల్లాలింగారెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్లేట్లు, గ్లాసులు, ఇతర వస్తువులను అందజేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. స్వర్గీయ అబ్దుల్ కలాం స్ఫూర్తితో లీడ్ ఇండియా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, బైగళ్ల బాలమణి, నాయకులు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, చల్లా బాల్‌రెడ్డి, ఎరుకల రవిగౌడ్, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, సామ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేక.. తరలించే వారు రాక!

హస్తినాపురంలో పడకేసిన పారిశుద్ధ్యం



పిండినారాయణరెడ్డి నగర్‌కాలనీలో..

- కంపు కొడుతున్న కాలనీలు
- పట్టించుకోని అధికారులు

హస్తినాపురం: అధికారుల పర్యవేక్షణ లేక కాలనీలు, బస్తీల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయని ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాగర్‌ఎన్‌క్లేవ్, రెడ్డికాలనీ ప్రధాన రహదారి పక్కన, పిండినారాయణరెడ్డి కాలనీ, ఫేజ్-2లో గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయినా తరలించే నాథులే లేరని వాపోతున్నారు. పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించకపోవడంతో అందులో నుంచి దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కాలనీల్లో పేరుకుపోతున్న చెత్తా చెదారంలో మురుగు నీరు చేరి భరించలేని కంపు వస్తోందని దీనికి తోడు దుర్గంధంతో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.

దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి..

స్థానికంగా ఉన్న కొంతమంది ఇష్టానుసారంగా రోడ్ల పక్కన ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలలో చెత్తా చెదారాలను పారవేయడంతో రోగాలు వ్యాపించడమే కాకుండా మూగజీవాలు వాటిని తింటూ



హస్తినాపురం సాగర్‌ఎన్‌క్లేవ్ కాలనీ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్త

అనారోగ్యం బారిన పడుతున్నాయని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త, వ్యర్థాలను తరలించాలని సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తొలగించి వదిలేశారు..

చైతన్యపురి: విద్యుత్ తీగలకు తగులుతున్నాయనే కారణంతో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది వాటిని తరలించకుండా ఎక్కడికక్కడే వదిలేస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్ కాలనీలో కొన్ని రోజుల క్రితం చెట్ల కొమ్మలను తొలగించారు. రోజుల తరబడి అక్కడే వదిలేయడంతో దుర్వాసన వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. దీనికి తోడు రాకపోకలు సాగించే సమయంలో వాహనాలకు తగిలి ప్రమాదాల మారిన పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తొలగించిన చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభాత్‌నగర్ కాలనీలో రోడ్డు పక్కన పడేసిన చెట్ల కొమ్మలు

చెత్తలో నుంచి వచ్చే దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ఉన్నతాధికారులు స్పందించి కాలనీల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..



హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తా చెదారాలను వెంటనే తొలగించాలి. చాలా ప్రాంతాలలోని ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలలో చెత్తకుప్పలు పేరుకుపోతున్నా వాటిని తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోతే ఇంకెవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదు.

పి.నరేశ్‌యాదవ్-దీనబంధు సేవాసమితి అధ్యక్షుడు

ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి



బాలాపూర్ చౌరస్తాలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రాకేశ్, భీమేశ్

మీర్‌పేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను మెరుగుపరిచి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని పీవైఎల్ (ప్రోగ్రెసివ్ యూత్ లీగ్) బాలాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కరమోల రాకేశ్, కొల్లూర్ భీమేశ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి-ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టేందుకు పీవైఎల్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం పోస్టర్లను సోమవారం బాలాపూర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు రకరకాల పరీక్షల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేయాలని, తద్వారా ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీకి అడ్డుకట్ట వేయొచ్చన్నారు. కార్యక్రమంలో కోశాధికారి గంధమల్ల మహేశ్, సలహాదారు నరేందర్, సభ్యులు కుమార్, జి.రామచందర్, పేట బాలు, శంకర్, దుంప వెంకటేశ్, చాగంటి ప్రవీణ్, ఎండీ.ఆయాజ్, నరేశ్, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మీర్‌పేట: నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించేలా నిష్ణాతులైన కోచ్‌లతో తమ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి తెలిపారు. మీర్‌పేట నాగార్జున మాంటిస్సోరి ఐఐటీ ఒలింపియాడ్ పాఠశాలలో సోమవారం వార్షిక క్రీడోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. స్టార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ప్రో కబడ్డీ జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్, క్రీడలు ఆకట్టుకున్నాయి.



పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ విఠల్‌రెడ్డి, సిబ్బంది

కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ రజినీ, ప్రిన్సిపాల్ డి.మహేశ్, ఇన్‌చార్జిలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, రాధిక, పీఈటీలు అశ్విని, లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం ప్రో కబడ్డీ ఫైనల్‌కు చేరుకున్న విద్యార్థులను విఠల్‌రెడ్డి అభినందించారు.

నాణ్యమైన విద్య అందించాలి




జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్

ఇబ్రహీంపట్నంరూరల్: కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. ఉచిత విద్య, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలన్నారు. అర్హతలను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ సాగు, తాగునీరు, ఎకరం వ్యవసాయ భూమి ఇవ్వాలని కోరారు. 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రవీందర్, జిల్లా కన్వీనర్ అమరేందర్, జిల్లా నాయకులు రాము, నాగార్జున , రంజిత్, మండల నాయకులు భాస్కర్, చక్రపాణి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ పార్లమెంట్ ఇన్‌చార్జిగా చింతయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: మాదిగ జేఏసీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా చింతకుంట చింతయ్యను నియమించారు. ఈ మేరకు సోమవారం మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి నిరంతరం శ్రమించాలని కోరారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పిడమర్తి రవికి కృతజ్ఞతలు తెలిపారు.



నియామకపత్రం అందజేస్తున్న పిడమర్తి రవి

మృతులకు నేతల నివాళి

కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, దశరథ్‌నాయక్

కడ్తాల్: టోల్‌గేట్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తుప్పరి రాజు, సిద్దిగారి మహేశ్ మృతదేహాలకు సోమవారం పలువురు నేతలు నివాళి అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథనాయక్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గోలి శ్రీనివాస్‌రెడ్డి రూ.15వేలు, దశరథనాయక్ రూ.10వేలు ఆర్థికసాయం, యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ రూ.6వేలు ఆర్థికసాయం అందజేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, వేణుగోపాల్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగీర్‌బాబా, లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సుమన్ తదితరులు ఉన్నారు.

గిరిజనులను వెంటనే విడుదల చేయాలి

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ డిమాండ్



పోలీసుల అదుపులో దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్: లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులను అక్రమంగా అరెస్ట్ చేశారని, ప్రభుత్వం వెంటనే వారిని విడుదల చేయాలని మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఫార్మా భూసేకరణలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించేందుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ సోమవారం లగచర్ల గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్ నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. లగచర్లలో జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోలేమని, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని కలవకుండా, గిరిజనుల సమస్యలను వివరించకుండా అడ్డుకోవడం తగదన్నారు. గిరిజన జాతి సమస్యలపై పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అక్రమంగా పోలీసుల చేత అరెస్టులు చేయించడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమంగా అరెస్ట్ చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సేవ్యానాయక్, హరిచంద్‌నాయక్ ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

తుక్కుగూడ: ఫ్యాబ్ సిటీ ఏర్పాటు సందర్భంగా భూములను కోల్పోయిన రైతుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగూడ గ్రామాన్ని ఆయన సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 20 ఏళ్ల నుంచి ఉన్న సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీనిచ్చారు. త్వరలో రెవెన్యూ, పంచాయతీ, టీజీఐఐసీ అధికారులతో రైతులకు సమావేశం ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో రైతులు, మున్సిపాలిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మీర్‌పేట: బాలాపూర్ మండల పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా 30 మంది విద్యావలంటీర్లను నియమిస్తానని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. దళిత సంక్షేమ సమితి అధ్యక్షుడు బైగళ్ల ఓంప్రకాశ్ ఆధ్వర్యంలో అప్పికట్ల భరత్‌భూషన్ చారిటబుల్ ఫౌండేషన్, గ్రేస్ ఫౌండేషన్, బందు సొసైటీల సహకారంతో జిల్లెలగూడలోని చల్లాలింగారెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్లేట్లు, గ్లాసులు, ఇతర వస్తువులను అందజేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. స్వర్గీయ అబ్దుల్ కలాం స్ఫూర్తితో లీడ్ ఇండియా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, బైగళ్ల బాలమణి, నాయకులు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, చల్లా బాల్‌రెడ్డి, ఎరుకల రవిగౌడ్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న నాయకులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న పండితులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్‌లోని వేంకటేశ్వరకాలనీలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో 40వ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం , సహస్ర నామార్చన నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణం కనుల పండువగా జరిగింది. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. దేవాలయ ప్రాంగణం మొత్తం భగవన్నామస్మరణతో మార్మోగింది. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. అంతకుముందు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోరుపోలు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి ప్రసాద్, కాలనీ అధ్యక్షుడు, ఆలయ మాజీ చైర్మన్ గండు ధనంరెడ్డి, కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, బొగేశ్వర్ రావు, సుబ్బారావు, శ్రీనివాస్‌రావు, ప్రతాప్‌రెడ్డి, మహేందర్, ఆలయ సభ్యులు రవీందర్‌రావు, వీరేందర్‌రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి కనకరావు, ఉపాధ్యక్షుడు మారోజు శ్రీనివాసచారి, కోశాధికారి సాయికిరణ్, అర్చకులు కృష్ణమాచార్యులు, వంశధారచార్యులు, రామకృష్ణ మాచార్యులు, శ్యాంసుందర్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

కేఎల్లార్ నమ్మించి మోసం చేశారు

గిరిజన కాంగ్రెస్ నేతల ఆరోపణ



మాట్లాడుతున్న గిరిజన నాయకులు

మహేశ్వరం: మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మండలానికి చెందిన వారికి ఇస్తామని మాట ఇచ్చి మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ కాంగ్రెస్ నాయకులను మోసం చేశారని మండల కాంగ్రెస్ గిరిజన నేతలు అంగోత్ కృష్ణానాయక్, మునావత్ పాండు నాయక్, నేనావత్ విఠల్‌నాయక్ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీలకు రిజర్వ్ కావడంతో చైర్మన్ పదవి మహేశ్వరం మండలానికి చెందిన వారికే ఇస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ హామీ ఇచ్చి చివరి క్షణంలో కందుకూరు మండలానికి చెందిన సభావత్ కృష్ణానాయక్‌కు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత ఎనిమిది నెలల నుంచి మహేశ్వరం మండలానికి చెందిన వారికే పదవి ఇస్తామని వెంట తిప్పించుకొని, ఖర్చులు చేయించి ఇప్పుడు తమకు ఇవ్వకుండా కేఎల్లార్ మోసం చేస్తున్నారన్నారు. కేఎల్లార్ కొందరి చెప్పుడు మాటలు విని కష్టపడే కార్యకర్తలను దూరం చేసుకుంటున్నారన్నారు. కేఎల్లార్ నాయకత్వంలో మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ సర్వనాశనమవుతుందన్నారు. పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలను కేఎల్లార్ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న కేఎల్లార్ తీరుతో నేతలందరూ అసంతృప్తితో పార్టీకి దూరమవుతున్నారన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు జరుగుతున్న అన్యాయాన్ని త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇప్పటికైనా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కందుకూరు మండలానికి చెందిన వారికి ఇవ్వకుండా మహేశ్వరానికి చెందిన వారికి చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామన్నారు. ఇప్పటికైనా కేఎల్లార్ వైఖరిలో మార్పు రావాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాత్లావత్ బిచ్యానాయక్, మునావత్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

నేటి నుంచి కంటి వైద్య శిబిరం

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు ఉచిత పరీక్షలు

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి తొమ్మిది రోజుల పాటు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజక వర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శంకర నేత్రాలయ సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో కంటి పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు. ప్రతీ రోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం ఉంటుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, కరుణాకర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, శ్రీను, చంద్రశేఖర్, అభినవ్‌రెడ్డి, మల్లయ్య, కొండల్‌యాదవ్, రఘు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.